వేగంగా దరఖాస్తుల కంప్యూటరీకరణ

వరంగల్, జనవరి 8 : గ్రేటర్ పరిధిలోని ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ వేగంగా జరుగుతోంది. 2,86,820 దరఖాస్తులను నాలుగు సెంటర్లలో రెండు రోజులుగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. సుమారు 600 మంది డాటా ఆపరేటర్లు పనిలో నిమగ్నమయ్యారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోనే సుమారు 400 మంది పని చేస్తున్నారు. కాగా, ఇప్పటివరకు 45 వేల దరఖాస్తుల కంప్యూటరీకరణ పూర్తి చేశారు. ప్రతి దరఖాస్తుకు రూ.10 చొప్పున గ్రేటర్ అధికారులు డాటా ఆపరేటర్లకు చెల్లిస్తున్నారు.

ఆన్‌లైన్ నమోదును పరిశీలించిన జడ్పీ సీఈవో

కమలాపూర్ : ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను జడ్పీ సీఈవో వెంకటేశ్వర్లు పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుల నమోదును కంప్యూటర్ ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో బాబు, ఎంపీవో విమల ఉన్నారు.

క్రీడాకారిణులకు అరూరి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందజేస్తున్న అరూరి రమేశ్

హసన్‌పర్తి, జనవరి 8: గత నెలలో హైదరాబాద్‌లో థాంగ్‌తే మార్షల్ ఆర్ట్స్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులకు మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ నెల 10వ తేదీన ఢిల్లీలో జరిగే పోటీల్లో వంగ పహాడ్ జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు పీ హర్షిత, సీహెచ్ అక్షిత పాల్గొననున్నారు. ఈ విషయాన్ని మన బడి మన బాధ్యత కన్వీనర్ దోమ కుమార్ అరూరి రమేశ్ దృష్టికి తీసుకువెళ్లడంతో సోమ వారం విద్యార్థినులకు రూ. 10వేలు, స్థానిక కార్పొరేటర్ లావుడ్యా రవినాయక్ రూ.2 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రెండో డివిజన్ అధ్యక్షుడు జంగ కుమార్, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మీడియా పాయింట్లకు ఆర్థిక సాయం

హనుమకొండ చౌరస్తా, జనవరి 8: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పరిధిలోని కాజీపేట, హసన్‌పర్తి మీడియా పాయింట్లకు ఆర్థికసాయం అందజేసినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య తెలిపారు. కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, హసన్‌పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు కిశోర్, ప్రధాన కార్యదర్శి బాబుకు సోమవారం ప్రెస్‌క్లబ్‌లో చెక్కులు అందజేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.10 వేల ఆర్థికసాయం ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్లు గోకారపు శ్యాం, అల్లం రాజేశ్ వర్మ, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, ఈసీ మెంబర్లు సంజీవ్, దిలీప్, దొమ్మాటి శ్రీకాంత్, మంచాల రాజు పాల్గొన్నారు.

రేపు దామెరకు మధ్యప్రదేశ్ మాజీ సీఎం

దామెర, జనవరి 8 : వికసిత్ భారత సంకల్ప యాత్రలో భాగంగా దామెరకు మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్ ఈ నెల 10న రానున్నారు. సోమవారం తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, సీఐ మల్లేశ్‌యాదవ్, ఎస్సై కొంక అశోక్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి సమావేశ జరుగనున్న స్థలాన్ని పరిశీలించారు.

తండ్రిని కొట్టిన కొడుకుకు జైలు శిక్ష

సంగెం, జనవరి 8 : తండ్రిని కొట్టిన కొడుకుకు జైలు శిక్ష పడింది. సోమవారం ఎస్సై భరత్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగెంకు చెందిన రాయపురం మల్లయ్యను ఆయన కుమారుడు, ఆటోడ్రైవర్ కుమార్ గత నెల 24న దుర్భాషలాడుతూ కొట్టాడు. కేసును విచారించిన సెకండ్ స్పెషల్ క్లాస్ మెజిస్ట్రేట్ వీరస్వామి నిందితుడు కుమార్‌కు మూడు రోజుల జైలు శిక్ష విధించారు.

ధర్మారం పాఠశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలు

గీసుగొండ, జనవరి 8 : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరం పదో తరగతి చదివిన విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి కావడంతో సోమవారం పాఠశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. చదువు తోనే జీవితంలో ఏదైనా సాధించొచ్చన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, రాజేందర్, హేమలత, జ్యోతి, స్వర్ణలత, పూర్వ విద్యార్థులు రాజు, స్వరూప, రాజ్‌కుమార్, నరేశ్‌గుప్తా, రజిత, వేణు పాల్గొన్నారు.

ధర్మారం పాఠశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పూర్వ విద్యార్థులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ICICI, HDFC, Axis, Indusland Banks Personal Loans & Credit Cards for Sales. Exp. & Freshers, Female Tele Callers కావలెను. Salary+Inc., Job Location: HNK. Cont: 8886188690, 9393113929.
NTW-5683

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559
NTK-317355

WANTED HOSPITAL STAFF
★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12 to 2pm.
NTW-0334

కావలెను
Hero Hero షోరూం నందు పని చేయుటకు మెకానిక్‌లు మరియు రిసెప్షనిస్ట్‌లు కావలెను.
VIYONA MOTORS
Cheryala
Hero Showroom
9515157333

WANTED
Rizee is hiring Sales Executives Female and Male to work in Warangal, Karimnagar and mahabubnagar. Qualification: GRADUATION OR POST GRADUATION, Experience 0-1 year, Basic pay plus, travel expenses and incentives based on Sales done. Please share your resume to hr@rizee.inRizee contact no:
7075448813

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

గ్రీవెన్స్ దరఖాస్తులపై దృష్టి సారించాలి

- హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తాపట్నాయక్, ప్రావీణ్య
- ప్రజల నుంచి వినతుల స్వీకరణ

హనుమకొండ : కలెక్టరేట్‌లో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఖిలావరంగల్ : గృహలక్ష్మి లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని వరంగల్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న జడ్పీటీసీలు, సర్పంచ్‌లు

హనుమకొండ, జనవరి 8 : గ్రీవెన్స్ దరఖాస్తులపై దృష్టి సారించి, అర్జీదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్లతో కలిసి ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దన్నారు. వివిధ సమస్యలపై గ్రీవెన్స్‌కు 60 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ మేన శ్రీను, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ హరిప్రసాద్, మైనింగ్ విభాగం ఏడీ నర్సిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, మెప్మా పీడీ భద్రునాయక్ పాల్గొన్నారు. కాగా, బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్లను ఆవిష్కరించారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఈ నెల 19న, మండల స్థాయిలో 27న, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 3న సైన్స్ టెస్టులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టెస్ట్ కన్వీనర్ ప్రొఫెసర్ లక్ష్మీరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, జేవీవీ బాధ్యులు రాములు, ఉమామహేశ్వరరావు, కనకాచారి, మురళీమోహన్, విద్యాదేవి, భిక్షపతి పాల్గొన్నారు. అలాగే, ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటీకరణ, నిర్దేశిత గడువులోగా సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయడంపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీసీఎస్‌వో వసంత లక్ష్మి పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' బిల్లులు చెల్లించాలి

పరకాల : గత ప్రభుత్వం మంజూరు చేసిన గృహలక్ష్మి లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కోరారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాధికాగుప్తాకు పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర మండలాల ప్రజాప్రతినిధులు వినతి పత్రం అందించారు. పరకాల మున్సిపాలిటీలో 369, పరకాల మండలంలో 240, నడికూడ మండలంలో 391, దామెర మండలంలో 280, ఆత్మకూరు మండలంలో 325 మంది నూతన ఇంటి నిర్మాణాల కోసం తమ పాత ఇళ్లను కూల్చి వేసుకున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ రావడంతో బిల్లుల చెల్లింపులు ఆలస్యమయ్యాయని, కాంగ్రెస్ ఈ పథకాన్ని రద్దు చేయడంతో లబ్ధిదారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వీరిని ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులుగా గుర్తించాలని కోరారు.

వరంగల్ గ్రీవెన్స్‌కు 58 దరఖాస్తులు

ఖిలావరంగల్ : వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌కు 58 దరఖాస్తులు వచ్చాయి. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ, సంగెం, ఖిలా వరంగల్ మండలాల్లోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం ఇచ్చారు. లబ్ధిదారులు పాత ఇండ్లను కూలగొట్టి అప్పులు చేసి నూతన ఇళ్ల నిర్మాణం చేపట్టారని, వారు ఆందోళన చెందుతున్నారని, మంజూరు పత్రాలు కూడా లబ్ధిదారులకు మీరే అందజేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం గడిపిన వారితోపాటు బైండోవర్ అయిన వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం కన్వీనర్, కార్పొరేటర్ మరుపల్ల రవి, ఉద్యమకారులు దిండిగాల సోమేశ్వర్, శంకేసి లింగమూర్తి, బొమ్మగాని కుమారస్వామి, గొలను కొండ ఉపేంద్ర, ముస్కే ప్రమీలతదేవి, పుప్పాల మంజూల, కొడిపాక రమాదేవి, మెంతుల యాదగిరి, నరేశ్, లక్ష్మి, యాకలక్ష్మి తదితరులు కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. అలాగే, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు జిల్లా కేంద్రంలోనే ఇంటి స్థలాలు కేటాయించాలని ఆ కుటుంబాల వేదిక ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. సంగెం మండలం పల్లారుగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 362లో ఊర చెరువు శిఖం భూమిని 1.20 ఎకరాల స్థలాన్ని గోనె కుమారస్వామి ఆక్రమించుకున్నాడని, దీనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ కోరారు. కాగా, గ్రీవెన్స్ సెల్‌కు వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించేలా కృషి చేయాలని అధికారులను కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవోలు వాసుచంద్ర, కృష్ణవేణి, డీఆర్డీవో సంపత్‌రావు పాల్గొన్నారు.

సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. లక్ష్యాలను పూర్తి చేసేంత వరకు సంబంధిత రైస్ మిల్లులలో తనిఖీలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్వి ని తానాజీ వాకాడే, సివిల్ సప్లయి డీఎం చందన్‌కుమార్, డీఎస్‌వో సంధ్యారాణి పాల్గొన్నారు.

ఏప్రిల్ 4న తుది ఓటరు జాబితా ప్రచురణ

ఖిలావరంగల్, జనవరి8: వరంగల్, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్ల నియోజకవర్గం తుది ఓటరు జాబితా ఏప్రిల్ 4న ప్రచురిస్తామని కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. అర్హులైన పట్టభద్రులు ఫారం 18 ద్వారా దరఖాస్తు సమర్పించాలన్నారు. వచ్చే నెల 6న దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అని, 24న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ ఉంటుందని తెలిపారు. 24 నుంచి మార్చి 14 వరకు ఓటరు జాబితాపై క్లెములు, అభ్యంతరాలుంటాయని తెలిపారు. అర్హులైన పట్టభద్రులు ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష

హనుమకొండ, జనవరి 8 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన రేట్ చార్ట్‌పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేట్ చార్ట్ వివరాలను పార్టీల ప్రతినిధులకు వివరించారు. కొన్ని అంశాలపై పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలను అదనపు కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ ప్రసాదరావు, డీటీ రామకృష్ణ, వివిధ పార్టీల ప్రతినిధులు శ్రీనివాసరావు, నేహాల్, రావు అమరేందర్‌రెడ్డి, సాయికృష్ణ, మణి, శ్యామ్, రజినీకాంత్, ఫయాజ్ ఉల్లా పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

బాధిత కుటుంబాలకు దాస్యం పరామర్శ

గిర్మాజీపేట, జనవరి 8: 29వ డివిజన్ రామన్నపేటకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు నల్ల కుమారస్వామి, తత్తరి రవి అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు. కాగా సోమవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్, రుద్ర శ్రీనివాస్, తాళ్లపల్లి రమేశ్, మాల కుమార్, పరశురాములు, ఇజ్జగిరి భీంరాజ్, బొమ్మకంటి క్రాంతి, ముప్పు సతీశ్, కట్కూరి నాగరాజు, మాల్వా రాజు, మట్టెవాడ సారంగం, గొర్రె కుమార్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా పీజీ సెమిస్టర్ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, జనవరి 8 : కేయూ పరిధిలో పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణాధికారి మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం విశ్వవిద్యాలయంలోని పలు విభాగాలను వీసీ తాటికొండ రమేశ్ సందర్శించి పరీక్ష తీరుతెన్నులు అడిగి తెలుసుకున్నారు. క్యాంపస్ ప్రిన్సిపాల్ సురేశ్‌లాల్, జ్యోతి ఉన్నారు.

కేయూ హ్యాండ్‌బాల్ మహిళా టీం ఎంపిక

హనుమకొండ చౌరస్తా, జనవరి 8 : తమిళనాడు సేలంలోని పెరియార్ యూనివర్సిటీలో ఈ నెల 10 నుంచి 14 వరకు జరిగే హ్యాండ్ బాల్ (మహిళా) టీమ్‌ను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. టీమ్‌కు మేనేజర్‌గా కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీ వ్యాయామ అధ్యాపకురాలు సావిత్రి వ్యవహరిస్తారు.

కేయూ హాస్టల్స్ డైరెక్టర్‌గా శ్రీనివాస్‌రావు

హనుమకొండ చౌరస్తా, జనవరి 8 : కేయూ వసతిగృహ నూతన సంచాలకులుగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ ఆచార్యులు శ్రీనివాస్ రావును నియమిస్తూ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసరావు ప్రస్తుత సంచాలకులు వెంకయ్య నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు.

'హాస్టళ్ల అవినీతిపై విచారణ చేపట్టాలి'

హనుమకొండ చౌరస్తా, జనవరి 8 : కేయూ హాస్టల్స్‌లో జరుగుతున్న అవినీతిపై వెంటనే న్యాయవిచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, బీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షుడు కల్లెపల్లి ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం కేయూలో ఎస్ఎఫ్ఐ, బీఎస్ఎఫ్ ఉమ్మడిగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కై నాణ్యత లేని పాలు, పెరుగు, సరుకులను సప్లయ్ చేస్తూ విద్యార్థుల పొట్ట కొడుతున్నారని విమర్శించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షుడు హతీరాం, సభ్యుడు స్టాలిన్ జస్వంత్ రోహిత్, బీఎస్ఎఫ్ నాయకులు మధు, రాజేశ్ పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో 9 మంది డిబార్

హనుమకొండ చౌరస్తా, జనవరి 8 : కేయూ పరిధిలో సోమవారం జరిగిన డిగ్రీ 1, 3, 5వ సెమిస్టర్ పరీక్షల్లో 9 మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణాధికారి మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి తిరుమలదేవి తెలిపారు. ఆదిలాబాద్-1, ఖమ్మం-2, వరంగల్-9 మంది ఉన్నట్లు వీరిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి

ధర్మసాగర్, జనవరి 8 : అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలని ఎంపీపీ నిమ్మ కవితారెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పలు శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను సభ్యులకు వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేస్తూ పథకాలు పేదలకు అందేలా చూడాలన్నారు. వైస్ ఎంపీపీ బండారి రవీందర్, ఎంపీడీవో జహర్‌రెడ్డి, ఎంపీవో కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్పీడీసీఎల్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

హనుమకొండ సబర్బన్, జనవరి 8 : ఎన్పీడీసీఎల్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. హంటర్ రోడ్డులోని దివ్య భవన్‌లో అకౌంట్స్ అధికారుల సమావేశం జరిగింది. ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ వంటేరు తిరుపతిరెడ్డితో పాటు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి అంజయ్య హాజరై అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వేణుబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉపేందర్, ఉపాధ్యక్షులుగా నవీన్‌కుమార్, వసంత రావు, లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా సుదర్శన్ రావు, సంయుక్త కార్యదర్శులుగా మురళి, చంద్రమోహన్, అర్గనైజింగ్ కార్యదర్శులుగా లక్ష్మణ్, రేష్మ, ఫైనాన్స్ కార్యదర్శిగా నాగరాజు ఎన్నికయ్యారు.

నేటి నుంచి హసన్‌పర్తి రైల్వేగేట్ మూసివేత

కాజీపేట, జనవరి 8 : కాజీపేట-హసన్‌పర్తి స్టేషన్ల మధ్య ఉన్న హసన్‌పర్తి 6వ నంబర్ (జయగిరికి వెళ్లే మార్గం) లెవెల్ క్రాసింగ్ రైల్వే గేట్‌ను మంగళవారం నుంచి మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు మూసి వేస్తున్నట్లు పేర్కొన్నారు.

ట్రాక్టర్-బైక్ ఢీ.. బాలిక మృతి

ధర్మసాగర్, జనవరి 8 : ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టడంతో బాలిక మృతి చెందిన ఘటన వేలేరు మండలం కమ్మరిపేట శివారులో జరిగింది. మండలంలోని దేవునూరు గ్రామానికి చెందిన బకాటి రాజు-సరిత కుటుంబ సభ్యులతో వేలేరు మండలం మల్లారం గ్రామంలోని బంధువు దశదిన కర్మకు వెళ్లి వస్తుండగా ట్రాక్టర్ వీరి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో వీరి రెండో కూతురు కీర్తన(9) మృతిచెందింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఎనిమిది మంది బైండోవర్

ఐనవోలు, జనవరి 8: ఐనవోలు, పున్నేల్, ఒంటిమామిడిపల్లి గ్రామాలకు చెందిన బుర్ర సతీశ్, తోట రాజేశ్, బొల్లెపల్లి శ్రీధర్, మోర కుమారస్వామి, బొల్లెపల్లి రమేశ్, బొల్లెపల్లి రాజశేఖర్, బొల్లెపల్లి సుభద్ర, గడ్డం ఎల్లాగౌడ్‌లను సోమవారం తహసీల్దార్ విక్రమ్‌కుమార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఖిలా వరంగల్ ఎక్సైజ్‌శాఖ ఎస్సై సరిత తెలిపారు. ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర సమీపిస్తున్న తరుణంలో బెల్టుషాపు నిర్వాహకులను బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు.

రైల్వే ఉద్యోగి ఆత్మహత్య?

నాగరాజు(ఫైల్)

నెక్కొండ, జనవరి 8 : నెక్కొండలో రైల్వే ఉద్యోగి సందబోయిన నాగరాజు(50) సోమవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 26 నుంచి నాగరాజు డ్యూటీకి వెళ్లడం లేదు. నెక్కొండ రైల్వే స్టేషన్‌లో కృష్ణా ఎక్స్‌ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. డోర్నకల్‌లో డ్యూటీ కోసం రిపోర్ట్ చేసేందుకు వెళ్తున్నట్లు చెప్పాడని, ప్రమాదవశాత్తు రైలుకింద పడి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. మృతుడికి భార్య, కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనం చోరీ

శాయంపేట, జనవరి 8 : శాయంపేటలో రోడ్డుపై నిలిపిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం ఎత్తుకెళ్లారు. బాధితుడి కథనం ప్రకారం.. నర్సంపేట మండలం మహేశ్వరానికి చెందిన జన్ను కుమారస్వామి శాయంపేటలోని బంధువుల ఇంటికి వచ్చాడు. బస్టాండ్ సెంటర్‌లోని ఏటీఎం ఎదుట బైక్‌ను నిలిపి కీని దానికే ఉంచాడు. పక్కనున్న దుకాణంలో పండ్లు కొనుగోలు చేసి తిరిగి వచ్చేసరికి బైక్ కనబడలేదు. దీంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

తండ్రి చితికి నిప్పంటిస్తున్న కూతురు

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

శాయంపేట, జనవరి 8 : తండ్రికి కూతురు తలకొరివి పెట్టిన ఘటన శాయంపేటలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోమటి వీరస్వామి(82) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. అయితే, ఆయనకు కొడుకులు లేకపోవడంతో కూతురు సృజన కుండపట్టి కొడుకులా చితికి నిప్పంటించి, తండ్రి రుణం తీర్చుకుంది.

పట్టుబడిన వాహనాల వేలం

సుబేదారి, జనవరి 8 : వివిధ కేసుల్లో పట్టుబడిన బొలెరో, బైక్‌లకు మంగళవారం హనుమకొండ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తున్నామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. 50 శాతం ధరావత్త